



గాంధీజీ జయంతిని పురస్కరించుకుని సోమవారం అనంతపురంలోని పాతూరులో ఉన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ గౌతమి

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి

రూ. లక్షకోట్ల ఆర్థిక ప్యాకేజీ ప్రకటించాలి

సిపిఎం రాష్ట్ర సదస్సు డిమాండ్



సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి లక్షకోట్ల రూపాయల ఆర్థికప్యాకేజీ ప్రకటించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధి అనే అంశంపై స్థానిక లలితకళాపరిషత్ సమావేశ మందిరంలో సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వి. రాంభూపాల్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గాంధీ జయంతి అక్టోబర్ 2 నుండి ప్రపంచవిప్లవ దినోత్సవం నవంబర్ 7 వరకు సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా "ప్రజా రక్షణ భేరి" జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సదస్సులు, పాదయాత్రలు, ఈ నెల 21 నుండి మూడు బస్సుయాత్రలు నిర్వహించి నవంబర్ 7న విజయవాడలో భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష కోట్ల రూపాయల ఆర్థిక ప్యాకేజీ ప్రకటించి అమలు చేయడం ద్వారానే రాష్ట్రసమగ్రాభివద్ధి సాధ్యమవుతుందన్నారు. ఆంధ్రరాష్ట్ర విభజన జరిగి పది సంవత్సరాలు పూర్తవుతున్న వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు. అమలు చేయాల్సిన కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేస్తుంటే ఆ కేంద్రంతోనే దోస్తీకి అధికార, ప్రతిపక్షపార్టీలు పోటీలు పడుతున్నాయని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నాటికి వున్న 13 జిల్లాల్లో అత్యంత వెనుకబడిన జిల్లాల్లో క్రింది నుండి వరుసగా విజయనగరం, శ్రీకాకుళం, అనంతపురం, కర్నూలు, చిత్తూరు, ప్రకాశం, కడప జిల్లా వున్నాయన్నారు. రాష్ట్రజనాభాలో రాయలసీమ జనాభా 30శాతం వుండగా, రాష్ట్ర సాగుభూమి విస్తీర్ణంలో 36.8శాతం ఉందన్నారు. అయితే ఈ ప్రాంతంలోని సాగుభూమిలో కేవలం 7.6 శాతం మాత్రమే సాగునీటి వసతి ఉందన్నారు. కోటికి పైగా జనాభా ఉన్న ఉత్తరాంధ్ర పరిస్థితి కూడా దయనీయంగానే ఉంది. అనంతపురం జిల్లా మొత్తం సాగుభూమిలో వర్షంపై ఆధారపడిన భూమి 85.39 శాతం వుండగా, కర్నూలు జిల్లాలో 72.31 శాతం ఉందన్నారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాల అభివద్ధికి బుందేల్ ఖండ్ తరహాలో, బొలంగీర్ - కలహండి- కోరాపుట్ (బికెకె) తరహాలో సహాయం అందిస్తామని ప్రకటించారని నాటి ప్రధాన ప్రతిపక్షపార్టీ బిజెపి ఈ ప్రతిపాదనలను ఆమోదించిందని అన్నారు. బుందేల్ ఖండ్ కు రూ. 9వేల కోట్లు, బికెకె ప్యాకేజికి రూ. 15 వేల కోట్లు కేటాయించిన కేంద్రం రాయలసీమ, ఉత్తరాంధ్రకు కేవలం రూ. 1050 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. విభజన చట్టంలో భాగంగా అనంతపురం జిల్లాలో కేంద్రీయ విశ్వవిద్యాలయం, బెల్, నాసెన్ పరిశ్రమలు, టైక్స్టైల్ పార్క్, కడపలో ఉక్కు పరిశ్రమ, కర్నూలులో రూ.400 కోట్లతో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి), రైల్వే కోచ్ నిర్మాణ పరిశ్రమ, తిరుపతిలో కండలేరు ప్రాజెక్టు, చిత్తూరులో చెన్నై- విశాఖ పారిశ్రామిక కారిడార్ వంటి అనేక హామీలలో గత తొమ్మిది సంవత్సరాల్లో ఒక్కటి కూడా పూర్తి అమలు కాలేదన్నారు. ఉత్తరాంధ్ర సుజలస్రవంతి, వంశధార వంటి ప్రాజక్టుల నిర్మాణం, నిర్వాసితులకు పునరావాసం, విజయననగరంలో నిర్మిస్తామన్నా గిరిజన కేంద్రీయ యూనివర్శిటీ, విశాఖపట్నంలో పెట్రోలియం యూనివర్శిటీలు ఇప్పటి వరకు పూర్తికాలేదని విమర్శించారు. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇచ్చిన హామీలు అమలు చేయని కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేస్తుందన్నారు. ఈ సదస్సులో సిపిఐ, సిపిఐఎంఎల్, ఎస్ఐసిఐ(సి) జిల్లా కార్యదర్శులు సి. జాఫర్, సి. పెద్దన్న, ఎ. రాఘవేంద్ర, మానవహక్కుల వేదిక నాయకులు చంద్రశేఖర్, నీటిరంగ నిపుణులు ఎస్.ఎం. భాష, ప్రజాపర్యవేక్షణ వేదిక కన్వీనర్ సత్యబోస్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి. ఓబులు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి. సావిత్రి, రిటైర్డ్ ప్రిన్సిపల్ ఆర్.కె. నాయుడు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, మాజీ సైనికోద్యోగుల సంఘం అధ్యక్షులు షేకన్న, కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లాల సిపిఎం కార్యదర్శులు గౌస్ దేశాయి, రమేష్, చంద్రశేఖర్, నాగరాజు, గంగరాజు, శ్రీనివాసులు, ఇంతియాజ్, ప్రకాశం జిల్లా నాయకులు సోమన్న, వెంకటేశ్వర్లు, అనంతపురం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఓ. నల్లప్ప, ఎం. బాలరంగయ్య, బి. శ్రీనివాసులు, నగర కార్యదర్శులు వి. రామిరెడ్డి, ఆర్.వి. నాయుడు, చంద్రశేఖర్, క్రిష్ణమూర్తి, మండల కార్యదర్శులు మన్నీల రామాంజనేయులు, భాస్కర్, కుళ్ళాయప్ప, సూరి, పోతులయ్య, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పిన బిజెపి ప్రభుత్వం



రాష్ట్ర విభజన చట్టం అమలు చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం ఆడిన మాట తప్పింది. రాముడు తండ్రి మాట జవదాటకుండా అడవులకు వెళ్లి మాట నిలుపుకున్నాడు. బిజెపి మాత్రం అధికారం కోసమే పాకులాడుతోంది. వెనుకబడిన ప్రాంతాల కోసం కేటాయించిన బడ్జెట్లో నిధులు కూడా ఖర్చు చేయకుండా వెనక్కి తీసుకున్నారు. రాయలసీమ డిక్లరేషన్ అన్నారు. అది హామీగానే మిలిగిపోయింది. అవినీతి చేసిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులను బిజెపిలో చేర్చుకుంటూ అవినీతికి నిలయంగా బిజెపి తయారైంది. వచ్చే ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలి.

వి.శ్రీనివాసరావు
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి

పోరాటాలతో బుద్ధి చెబుదాం



వెనుకబడి ప్రాంతాల అభివృద్ధి కోసం ఇచ్చిన రాష్ట్ర విభజ హామీలు అమలు చేయకుండా బిజెపి దగా చేసింది. హక్కులు సాధిస్తానంటూ నమ్మించి అధికారం చేపట్టిన వైఎస్ఆర్సిపి కూడా మోసం చేసింది. ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు రాయితీలు రాలేదు. పరిశ్రమలు రాలేదు. వ్యవసాయానికి నీరు అందించలేని దుస్థితి. రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. ఉపాధి లేక వలసలు వెళుతున్నారు. సహజ వనరుల ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే మేలు జరుగుతుంది. ప్రభుత్వాలను కదిలించేందుకు పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది. కలిసొచ్చే రాజకీయ పార్టీలను కలుపుకుని పోరాడుదాం.

జి.ఓబులు
సిపిఎం రాష్ట్ర నాయకులు

సహజవనరుల ఆధారంగా పరిశ్రమలు స్థాపించాలి



రాయలసీమ జిల్లాలో సహజసిద్ధమైన ఖనిజ సంపద ఉంది. అత్యధికంగా సూర్యరశ్మి, గాలులు వీస్తాయి. గంధపు చెక్కలు లభించే శేషాచలం అడవులు, సెల్ఫోన్లకు వినియోగించే సిలికాన్ రాయలసీమ జిల్లాలోనే లభిస్తాయి. సోలార్ పవర్, విండ్ పవర్ ఉత్పత్తి చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయి. స్థానికత ఆధారంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి.

వి.రాంభూపాల్
సిపిఎం జిల్లా కార్యదర్శి

దగా చేస్తున్న బిజెపి, టిడిపి, వైసిపి



వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో బిజెపి ప్రభుత్వం ధ్వంద వైఖరి అనుసరిస్తోంది. రాష్ట్ర విభజనలో ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీ అంటూ నమ్మించారు. అధికారంలోకి వచ్చాక విస్మరించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తాడని ఆశించాం. సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాడనుకుంటే చేయలేదు. ఇప్పుడు తిరిగి అధికారంలో వస్తే ప్రతి ఎకరాకు నీరు ఇస్తానంటూ నమ్మిస్తున్నారు. జిల్లాకు మనవడిని అనుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి కూడా సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించలేదు.

ఎస్ఎం.బాషా
మానవ హక్కుల వేదిక నాయకులు

రాష్ట్రాభివృద్ధి పరిశోధనా సంస్థ ఏర్పాటు చేయాలి



వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నా, ప్రణాళిక బద్ధంగా పని చేయాలన్నా అభివృద్ధి పరిశోధన సంస్థలు అవసరం. దేశానికి ప్రణాళిక సంఘం ఉండేది. ఇప్పుడు నీతి అయోగ్ వచ్చింది. రాష్ట్రానికి రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక శాఖ ఉండేది ఇప్పుడు లేదు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నవరత్నాలకే పరిమితం అయింది. వెనుకబడిన ప్రాంతాలకు రూ. 72 వేల కోట్లు 5 సంవత్సరాల పాటు కేటాయిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని రిటైర్డ్ ఐఎఎస్ల కమిటి నివేదించింది. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో పోరాడాలి.

సత్యబోస్
ప్రజాపరిరక్షణ వేదిక నాయకులు

పాలకులు దోపిడీదారులుగా ఉంటే వెనుకబాటు తప్పదు



వెనుకబడి ప్రాంతాలు అభివృద్ధి జరగాలంటే తాగు, సాగునీరు పుష్కలంగా ఉండాలి. అవి లేనందువల్లే జిల్లా నుంచి విద్యార్థులు, కార్మికుల వలసలు పెరిగిపోయాయి. స్థానికంగా ఉన్న కంపెనీలు తక్కువగానే ఉన్నాయి. వాటిలో కూడా శ్రమ దోపిడీ, బానిసత్వం నెలకొంది. ఇక్కడి ప్రజల వెనుకబాటును పోగొట్టేందుకు మాత్రం పాలకులకు చేతులు రావడం లేదు. అధికార ప్రతిపక్ష నేతలు ఇద్దరూ దోపిడి దారులుగానే మిగిలారు. ఆస్తులు పెంచుకోవడంలో ఉన్న శ్రద్ధ ప్రజల అభివృద్ధిపై లేదు.

సి.పెద్దన్న
సిపిఐఎంఎల్ జిల్లా కార్యదర్శి

ఆర్థిక అసమానతలు పెరిగాయి



ప్రభుత్వాలు అనుసరిస్తున్న అభివృద్ధి నమూనా పరిశీలిస్తే ప్రజలు ప్రభుత్వాలపై ఆధారపడి జీవించేలా పరిపాలన చేస్తున్నాయి. స్వశక్తితో జీవిస్తే రాజకీయ పార్టీల ఆటలు సాగవని కుట్ర చేస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకపోగా కొత్త కొత్త వాగ్దానాలు చేర్చుకుంటున్నాయి. అవి అమలు నోచుకోలేనివే. ఆర్థిక అసమానతలతో మహిళలు, రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. వీటిపై ప్రభుత్వాలకు అవగాహన ఉన్నా కూడా నివారించే చర్యలు చేపట్టడం లేదు. కౌలు రైతుల జీవితాలు అగమ్యగోచరంగా మారింది. రాష్ట్రం సుభిక్షంగా ఉందంటే కౌలు రైతులు వ్యవసాయం చేయడం వల్లనే అన్న సత్యాన్ని గ్రహించాలి.

చంద్రశేఖర్
మానవ హక్కుల వేదిక తెలుగు రాష్ట్రాల కన్వీనర్

ప్రజాఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం



వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సమగ్ర విధానాలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయి. ప్రజా ఉద్యమాలతోనే ప్రభుత్వాలను కదిలించే శక్తి ఉంది. విద్యార్థులు కూడా ఉద్యమాల్లో భాగస్వాములు కావాలి. నేడు విద్యార్థులు చదువు పూర్తి చేసుకుని బయటకు వస్తే ఎక్కడ పని చేయాలో దిక్కుతోచని స్థితి నెలకొంది. కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. సమరశీల పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది.

రాఘవేంద్ర
ఎస్యుసిఐ జిల్లా కార్యదర్శి

మిలిటెంట్ ఉద్యమాలు చేద్దాం



వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక నిధులు కేటాయించాలి. నీటి కేటాయింపులు జరగాలి. ఏ ప్రభుత్వం వచ్చినా అవి అమలు చేయని దుస్థితి నెలకొంది. ఉన్న సాగునీటి ప్రాజెక్టుల సామర్థ్యం పెంచాలి. కాలువల పునరుద్ధరణ జరగాలి. ఎన్టీఆర్, వైఎస్ఆర్ చూపిన శ్రద్ధ నేటి పాలకులు చూపడం లేదు. సాగునీటి ప్రాజెక్టులు ఏర్పాటుకు పాలకులపై ఒత్తిడి తెచ్చేందుకు మిలిటెంట్ ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంది.

సి.జాఫర్
సిపిఐ జిల్లా కార్యదర్శి

'అనంత'లో ఎన్ఐఎ అధికారుల సోదాలు



కదిరిలో సోదాలు నిర్వహిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఎ) అధికారులు సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సోదాలు నిర్వహించారు. అనంతపురం నగరంలో ఇద్దరి ఇళ్లలో నిర్వహించగా, కదిరి ప్రాంతంలో ఒకరి ఇంట్లో సోదాలు నిర్వహించారు. అనంతపురం నగరంలోని బిందెలవారీ కాలనీలో ఉండే శ్రీరాములు అనే వ్యక్తి ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఈయన కుల నిర్మూలన పోరాట సంఘం జిల్లా అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. అదే విధంగా శింగనమల మండలంలోని సలకంచెరువు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో హిందీ పండిట్గా పనిచేస్తున్నారు. ఆ తరువాత నగరంలోని మానవ హక్కుల వేదిక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సమన్వయకర్త అయిన చంద్రశేఖర్ ఇంట్లోనూ సోదాలు నిర్వహించారు. ఈయన రిటైర్డు ప్రిన్సిపల్గా ఉన్నారు. కదిరిలోని కూటగుళ్లలో ఉండే రామక్కగారి చంద్ర ఇంట్లోనూ సోదాలు నిర్వహించారు. మొత్తంగా మూడు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించడంతో అనంతపురం జిల్లాలో కలకలం రేగింది. వారి ఇళ్లలో కొన్ని వస్తువులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అయితే అధికారికంగా వెల్లడించలేదు.

గొంతునొక్కే చర్యల్లో భాగమే : చంద్రశేఖర్, మానవహక్కుల వేదిక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సమన్వయకర్త

ప్రజాస్వామిక అంశాలపై మాట్లాడేవారిని భయపెట్టి, గొంతునొక్కే చర్యల్లో భాగమే ఇది అని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఎన్ఐఎ సోదాల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తాము ఎక్కడా రహస్య కార్యక్రమాలేవీ చేయలేదన్నారు. బహిరంగంగా జరిగే కార్యక్రమాల్లోనే పాల్గొంటూ వస్తున్నామన్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తులుగానే ఉన్నాం. ఎన్ఐఎ అధికారులు సోమవారం ఉదయం ఇంటికొచ్చి సోదాలు నిర్వహించారన్నారు. మొబైల్ఫోన్, ల్యాప్ట్యాప్, కొన్ని పుస్తకాలను స్వాధీనం చేసుకుని వెళ్లారు. ఒక సిఐ, ఒక ఎస్ఐ వచ్చారని. మార్చి 2021లో నమోదయిన కేసుకు సంబంధించి అంశమని ఒక పేపరును చూపించారని సోదాలు అనంతరం వెళ్లిపోయారని అన్నారు.

పంటల బీమాను ప్రయివేటు కంపెనీలకు అప్పగించొద్దు

రైతుసంఘం ఆధ్వర్యంలో జీవో ప్రతులు దహనం



జీవో ప్రతులు దహనం చేస్తున్న రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

2023-24 పంటల బీమాను ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించవద్దని, రాష్ట్ర ప్రభుత్వమే తన బాధ్యతగా పంటల బీమా పథకాన్ని నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. పంటల బీమాను ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇప్పగించేలా జారీ చేసిన 660 జిఓ రద్దు చేయాలని ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో జిఓ ప్రతులు దహనం చేశారు. సప్తగిరి సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 660 ప్రతులు దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట ఉపాధ్యక్షులు జి ఓబులు, ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య హాజరై మాట్లాడుతూ పంటల బీమాలో ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ప్రవేశం నిలిపివేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే పంటల బీమా అమలు చేయాలని కోరారు. 2023-24 ఖరీఫ్ సీజన్లో పంటల బీమా అమలు కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీలతో బిడ్డింగ్ నిర్వహించిందన్నారు. పంటల బీమా విధానం రైతులకు నష్టం చేసేలా ఉందన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాల కొరకు ఉపయోగపడేలా ఉందన్నారు. పంటల బీమాలో ఇన్సూరెన్స్ కంపెనీల ప్రమేయం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే పంటల బీమా పథకం అమలు చేయాలని కోరారు. 660 జిఓను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులువి శివారెడ్డి జి.రాజారామిరెడ్డి, శ్రీనివాసులు, రామిరెడ్డి, సోమర రాహుల్, రామాంజినేయులు, వెంకట చౌదరి, రామసుబ్బారెడ్డి, రామక్రిష్ణ రెడ్డి, రాము, రాముడు, నల్లప్ప, శంకర్, గపూర్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతోనే సామాజిక న్యాయం

కెవిపిఎస్ ఆవిర్భావ దినోత్సవంలో డిఎస్ఎంఎం నాయకులు శ్రీనివాసరావు



కెవిపిఎస్ జెండాను ఎగురవేస్తున్న డిఎస్ఎంఎం జాతీయ నాయకులు వి.శ్రీనిసరావు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సామాజిక న్యాయం జరిగాలంటే ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని డిఎస్ఎంఎం జాతీయ నాయకులు వి.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కెవిపిఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ నగర్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిఎస్ఎంఎం జాతీయ నాయకులు వి.శ్రీనిసరావు హాజరై కెవిపిఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దళిత సమస్యలపై భారత రాష్ట్రపతికి విన్నవించేందుకు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవము, సమానత్వము, కులనిర్మూలన లక్ష్యాలుగా ఏర్పడిందన్నారు. 25 సంవత్సరాలు పూర్తైందన్నారు. అనేక సమరశీల పోరాటాలను నిర్వహించిందన్నారు. రాష్ట్రంలో వివక్షత రూపాలపై అన్ని గ్రామాల్లో సర్వేలు చేసి 140కి పైగా వివక్షత, అంటరానితనాలు కొనసాగుతున్నాయని వీటిని నిర్మూలించాలంటే కెవిపిఎస్ ఇతర దళిత సామాజిక సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ ఇచ్చిన నివేదికను ఆధారంగా ఇచ్చిన 18 జిఓలు దళితుల అభ్యున్నతి కోసం ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.కష్ణమూర్తి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జి.వెంకటేష్, నగర అధ్యక్షులు అక్కులప్ప, రూరల్ కమిటీ అధ్యక్షులు జీవా, జిల్లా నాయకులు ఎర్రిస్వామి, శివ, దేవరాజ్, నల్లప్ప, గోపి, మున్సిపల్ ఉద్యోగులు కార్మికుల సంఘం నగర అధ్యక్షులు ఎర్రిస్వామి, నాయకులు లక్ష్మీనరసమ్మ, లక్ష్మీనారాయణ, తిరుమలేశు, నాగేంద్ర, నారాయణస్వామి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనీయుడు జాతిపిత గాంధీజీ

జెఎన్‌టియు రిజిస్ట్రార్ శశిధర్

ప్రజాశక్తి-అనంతపురం

జాతిపిత మహాత్మా గాంధీ బ్రిటీష్ పాలకులపై అహింసతో పోరాడి దేశానికి స్వాతంత్య్రం తెచ్చిన మహాయోధుడు అని జెఎన్‌టియు రిజిస్ట్రార్ సి.శశిధర్ కొనియాడారు. సోమవారం వర్సిటీ పరిపాలన భవనంలో మహాత్మ గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతిని పురస్కరించుకుని చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీజీ బ్రిటీష్ వలస పాలకులపై అహింసాయుతంగా పోరాడి స్వాతంత్య్రం సాధించారన్నారు. ఇందుకోసం దేశ ప్రజలను ఒక్క తాటిపై నడిపించిన మహానుభావుడు అన్నారు. గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి ఆశయాలను ఈతరం వారికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఒటిపిఆర్‌ఐ అనుబంధ కళాశాలల్లో డైరెక్టర్ బి.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఇ.అరుణకాంతి, యూనివర్సిటీ డైరెక్టర్లు జి.వి.సుబ్బారెడ్డి, బి.దుర్గాప్రసాద్, ఎ.సురేష్‌బాబు, బి.చంద్రమోహన్‌రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఇ.అరుణకాంతి, డి.విష్ణువర్ధన్, వి.శంకర్, డి.శ్రీనివాసులు, ఎ.మనీష్, బోధన, బోధనేతర సిబ్బంది, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

అనంతపురం : మహాత్మా గాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ సైనికుల సంఘం జిల్లా అధ్యక్షుడు కెప్టెన్ షేకన్న ఆధ్వర్యంలో హెచ్‌ఎల్‌సి కాలనీలోని మాజీ సైనికుల కార్యాలయంలో చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ తిమ్మారెడ్డి, బషీర్‌అహ్మద్, అబ్దుల్‌ఖాదర్, నాగిరెడ్డి, ఖాజామొయిద్దీన్, గొల్ల ఈశ్వరయ్య, ఎ.కె.మొయిద్దీన్, సిద్ధన్న, నరసింహులు, వై.ప్రసాద్, బాలస్వామి, రవికుమార్, బాబా, ఇస్మాయిల్ షఫీ, రామలింగారెడ్డి, నబిరసూల్, రమణారావు, ఆర్‌ఎస్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే బిసి బాలికల వసతి గృహంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారిణి ఖుష్బు కొఠారి హాజరై విద్యార్థినులకు చిత్రలేఖనం, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం నీళ్ల బాటిళ్లు, స్టీల్ గ్లాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డివిజన్ అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారిణి సుభాషిణి, వసతి గృహ సంక్షేమాధికారి, మాధవీలత, సిబ్బంది పాల్గొన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, ఎస్‌ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఎం.జి.కాలనీలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి మోహన్‌కృష్ణ, ఎస్‌ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫౌండర్ సుంకర రమేష్, ఆర్ట్స్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విష్ణుప్రియ, నెహ్రూ యువ కేంద్రం జాతీయ కార్యకర్త వెంకటేష్, రూబీ, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ కార్యదర్శి పవన్, తుకారాం, ఆర్ట్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు గణేష్, జోష్న, నందిత, గౌతమ్, సీనా, ఎస్‌ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శులు అలేఖ్య, శివ, కీర్తి, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల, ఎన్‌జి.రంగా వ్యసాయ విశ్వ విద్యాలయం వజ్రోత్సవాల్లో భాగంగా జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో సోమవారం గాంధీ జయంతిని నిర్వహించారు. ఇందులో భాగంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది కళాశాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ రవీంద్రనాథ్‌రెడ్డి, ఆచార్యులు రామకృష్ణ, రామస్వామి, జాతీయ సేవా పథకం అధికారి కేశవులు, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాంధీ జయంతిని పురస్కరించుకుని అనంతపురంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ విద్య, ఆర్థిక, కుల సమానత్వంతోనే గ్రామస్వరాజ్యం సాధ్యమనే గాంధీ మాటలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధనుంజయ్ యాదవ్, కన్వీనర్లు అమర్నాథ్‌రెడ్డి, కదిరబ్బ రాధమ్మ, జూటూరు శేఖర్, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

గుత్తి : మండల వ్యాప్తంగా మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబి పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలేసి నివాళులర్పించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్ బాషా, ఎంపిడిఒ శివాజీరెడ్డి వారి కార్యాలయాల్లో చిత్రపటాలకు పూలమాలు వేసి నివాళులర్పించారు. జెవివి రాష్ట్ర నాయకులు డాక్టర్ రంగన్న, జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి రామదాసు, వైసీపీ పట్టణ కన్వీనర్ డి.హుస్సేన్‌పీరా వివిధ పార్టీలకు చెందిన నాయకులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులు గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి వినుత్నంగా నిరసన చేపట్టారు. ఐవైఎం ఆధ్వర్యంలో కొత్తూరులోని అనాథాశ్రమంలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ప్రత్యేక ఉప కారాగారం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని రైల్వే ఎస్పీ చారుసిన్హా ఆవిష్కరించారు.

బుక్కరాయసముద్రం : గాంధీజీ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి సునీత, జడ్పిటిసి భాస్కర్, ఎంపిడిఒ తేజోష్ణ, ఇఒఆర్‌డి దామోదరమ్మ, ఎపిఒ పోలేరయ్య, ఎంపీటీసీలు కాలవ వెంకటలక్ష్మి, సాకే లక్ష్మీనారాయణ, వైసీపీ నాయకులు మానేరు కొండమ్మ, పరమేశ, అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా పసలూరు గ్రామపంచాయతీలోని సిద్ధలాపురంలో గాంధీజీకి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రవికుమార్‌రెడ్డి, శిల్ప, సచివాలయ ఉద్యోగులు అశోక్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, టిఎ పుష్పలత, సభ్యులు పాల్గొన్నారు.

నార్పల : మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ దివాకర్, ఇఒఆర్‌డి లక్ష్మీనరసింహా, సర్పంచి సుప్రియ, ఉప సర్పంచి శ్రీరాములు, కార్యదర్శి అశ్వర్థనాయుడు, ఎస్‌ఐ రాజశేఖర్‌రెడ్డి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే సిద్ధరాచెర్ల పంచాయతీ దుర్గం అంగన్‌వాడీ సెంటర్‌లో సర్పంచి సాకే రామాంజనేయులుతో పాటు పలువురు గాంధీజీ చిత్రపటానికి పూలామాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ బాలమ్మ, ఆయా పెద్దక్క, గ్రామస్తులు పూజారి నారాయణస్వామి, నర సింహులు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.



జెఎన్‌టియులో గాంధీజీ, లాల్‌బహదూర్‌శాస్త్రికి నివాళులర్పిస్తున్న దృశ్యం



ఎస్‌కెయూలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు



అనంతలో గాంధీజీకి నివాళులర్పిస్తున్న జనసేన నాయకులు

అలాగే జనసేన పార్టీ నాయకులు కొండిశెట్టి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవరాయుడు, నాయకులు పాముల శ్రీనివాసులు, రహమతుల్లా, చింతా రామకృష్ణ, యశ్వంత్, అశోక్, గిరీష్, భాను, చిన్నా, ప్రమోద్, అమీర్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీజీ జయంతని పురస్కరించుకుని సోమవారం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ షకీలాబేగం పాల్గొన్నారు.

ఉరవకొండ : జాతిపిత మహాత్మా గాంధీ అందరికీ ఆదర్శప్రాయుడని విడపనకల్లు ఎంపిపి కరణం పుష్పావతి భీమిరెడ్డి అన్నారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని విడపనకల్లు మండలం గడేకల్ గ్రామ సచివాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సుశీల ఉమాశంకర్, ఎంపిటిసి ఓబులేసు, పంచాయతీ సెక్రటరీ సోమయ్య, వైసిపి నాయకులు కరణం భీమ్‌రెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ ఉమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : గాంధీజీ జయంతిని పురస్కరించుకుని మండలంలో చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్యంగా చిన్నపప్పూరు లోని మౌర్య పాఠశాలలో మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ లక్కినేని ఆంజనేయులు, ప్రిన్సిపాల్ ఎం.శివ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆత్మకూరు : గాంధీజీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతులను పురస్కరించుకుని సోమవారం మండల కేంద్రంలో ఎంపిడిఒ, తహశీల్దార్, ఐకెపి, ఉపాధి హామీతోపాటు అన్ని ప్రభుత్వ కార్యాలయంలో చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాయదుర్గం : గాంధీ జయంతిని పురస్కరించుకుని సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విప్ కాపు రామచంద్రారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళు శిల్ప తదితరులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని మెయిన్ బజార్‌లో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని విప్ కాపు రామచంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ అహింస దినోత్సవంగా గాంధీ జయంతి విశ్వవ్యాప్తంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. కాగా ఈ ప్రాంతాన్ని గాంధీచౌక్, గాంధీ సర్కిల్‌గా ప్రకటిస్తూ వచ్చే మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేయిస్తామన్నారు. అలాగే పురపాలక సంఘంలో పని చేస్తున్న 19 మంది పారిశుధ్య కార్మికులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఏపీఐఐసీ ఛైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, కమిషనర్ దివాకర్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్లు శ్రీనివాస్‌యాదవ్, వలిబాషా, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్‌పర్సన్ కాపు భారతి, మాజీ అధ్యక్షులు గౌని ఉపేంద్రరెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జయంతి సురేష్ కుమార్, వార్డు సభ్యులు గోవిందరాజులు, సంజీవ, శ్రీనివాసరెడ్డి, లావణ్య, పద్మజ, మంజునాథ, శారద, జడ్పిటిసి మహేష్, వైసిపి నాయకులు శివ, శివప్ప, దివాకర్, పాలక మండలి సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్ : స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాలలో సోమవారం జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నారాయణ, రామకృష్ణ, వ్యాయామ అధ్యాపకుడు ప్రశాంత్, వాలంటీర్లు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

వ్యక్తి ఆత్మహత్య



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు55

గుత్తి : మండలంలోని తురకపల్లి గ్రామ సమీపంలో సోమవారం రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని కరణం వీధికి చెందిన కెఎం.కిరణ్‌కుమార్ (42) మొలల వ్యాధితో బాధపడుతున్నాడు. ఆ బాధను భరించలేక సూసైడ్ నోట్ రాసి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న జీఆర్పీ ఎస్ఐ నాగప్ప, హెడ్ కానిస్టేబుళ్లు నాగరాజు, వాసు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కిరణ్‌కుమార్ రాసిన సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఉరేసుకుని విఆర్ఎ ఆత్మహత్య

ఉరవకొండ : విడపనకల్ మండలం చికలగురిగి గ్రామంలో సోమవారం విషాదం చోటు చేసుకుంది. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన టి.గోపీ (38) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పుల బాధ తాళలేక మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్యతోపాటు నలుగురు ఆడపిల్లలు, కుమారుడు ఉన్నారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో చిన్నారులను బాధ వర్ణణాతీతం అని తల్లి విలపించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

సెబ్ దాడులు

అనంతపురం క్రైం : ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ పర్యవేక్షణలో సెబ్ పోలీసులు పలుప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఉరవకొండ, రాయదుర్గం సెబ్ స్టేషన్ల పరిధిలో 3 ఎన్‌డీ పీఎల్ కేసులు నమోదు చేసి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వీరి నుంచి 136 టెట్రా పాకెట్లు, 4 లిక్కర్ బాటిళ్లు, ఆటో స్వాధీనం చేసుకున్నారు. ఉరవకొండ, అనంతపురం సెబ్ స్టేషన్ల పరిధిలో 2 డీపీఎల్ కేసులు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేశారు. వీరి నుంచి 41 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అనంతపురం సెబ్ ప్రత్యేక బృందం దాడులు నిర్వహించి 200 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేశారు. ఒకరిని అరెస్టు చేసి కళ్యాణదుర్గం సెబ్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. అలాగే అనంతపురం, తాడిపత్రి సెబ్ పోలీసులు తనిఖీలు నిర్వహించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 ట్రాక్టర్లను సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

4న విడపనకల్‌లో 'స్పందన'

ఉరవకొండ : విడపనకల్ మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 4న జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహశీల్దార్ ఈరమ్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఏర్పాటు చేస్తున్న ఈ ప్రత్యేక స్పందన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొననున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలు వారి సమస్యలను అర్జీలు ఇచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.

నేడు బొందలవాడలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

నార్పల : మండల పరిధిలోని బొందలవాడ సచివాలయ పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ దివాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత 15 రోజుల నుంచి వాలంటీర్లు, హెల్త్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించి వివిధ రకాల పరీక్షలు చేశారన్నారు. చికిత్స అవసరం ఉన్న వ్యక్తులకు టోకెన్లు అందజేసినట్లు తెలిపారు. వీరందరికీ నేడు ప్రత్యేక వైద్యులు వచ్చి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామస్థలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పుట్లూరు : మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ యోగానందరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చెర్లోపల్లి, దోసలేడు గ్రామ పంచాయతీల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గుంతకల్లు-చిక్కజాజూరు రైలు సేవలు రద్దు

రాయదుర్గం : చిక్కజాజూరు నుంచి రాయదుర్గం మీదుగా గుంతకల్లు మధ్య ప్రయాణించే ప్యాసింజర్ స్పెషల్ రైలు (నెంబర్ 07585/07586) అక్టోబర్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 18 రోజులపాటు రద్దు చేయనున్నట్లు నైరుతి రైల్వే డివిజన్ చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయదుర్గం, సోమలాపురం స్టేషన్ల నడుమ ఇంజినీరింగ్ సంబంధిత మరమ్మతుల కారణంగా రైలు సేవలు నిలిపివేయనున్నట్లు తెలిపారు.


నేడు వాలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

రాయదుర్గం : రాయదుర్గం పురపాలక సంఘం పరిధిలోని సచివాలయాల్లో ఖాళీగా ఉన్న 16వవార్డు వాలంటీర్ పోస్టులకు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కమిషనర్ దివాకర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు హాజరుకావాలని కోరారు.

చౌక దుకాణంలో తనిఖీలు

బెలుగుప్ప : మండల కేంద్రంలోని 2వ ప్రభుత్వ చౌకధాన్యం దుకాణంపై తూనికలు, కొలతల అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 30 కిలోలకు రెండు కిలోలు తక్కువ రేషన్ ఇస్తున్నట్లు అధికారులు గుర్తించారు.కాటా వేసే మిషన్‌కు ఎలాంటి సీల్ లేకపోవడంతో మిషన్‌తోపాటు డబ్బాలను స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తూనికల అధికారులు వైజి శంకర్, టెక్నీషన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శిశుసంక్షేమ శాఖ వార్షికోత్సవం



ఉత్సవాల్లో పాల్గొన్న అంగన్‌వాడీలు

నార్పల : మండల కేంద్రంలో ఐసిడిఎస్ శిశు సంక్షేమ శాఖ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి మాట్లాడుతూ దేశ స్వాతంత్య్రం పోరాడి జాతిపితగా మారిన గాంధీజీ సేవలు మరువలేనివన్నారు. అంతేకాకుండా అంగన్‌వాడీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సంబరాలు చేసుకున్నారు. తర్వాత 9 నెలలు నిండిన పిల్లలకు బెల్‌బేబీ షో నిర్వహించి ఇద్దరు చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ నోడల్ ఆఫీసర్ వనజాక్షి, సిడిపిఒ భారతి, సూపర్‌వైజర్లు సునాలిని, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

ఉచిత గుండెవైద్యశిబిరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

అనంతపురం : మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని సోమవారం అనంతపురం నగర శివార్లలోని అనంత టౌన్‌షిప్‌లో ఉన్న వినాయక మండపంలో అనంత టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సవేరా హాస్పిటల్ పర్యవేక్షణలో ఉచిత గుండె వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భం గా సవేరా ఆసుపత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ రామ్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో గుండెపోటు మరణాలు అధికం అవుతున్నాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ గుండె ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సవేరా ఆసుపత్రి సిబ్బంది, అనంత టౌన్‌షిప్ అసోషియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కార్మికులకు హెల్త్‌కార్డులు ఇవ్వాలి

ప్రజాశక్తి-తాడిపత్రి

మున్సిపాలిటీ పరిధిలోని కార్మికులకు ఇఎస్‌ఐ హెల్త్‌కార్డులను వెంటనే అందజేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మున్సిపల్ కార్మికులకు హెల్త్ కార్డులు ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం చేపట్టిన కార్మికులకు పరకల పంపిణీ కార్యక్రమాన్ని బహిష్కరించారు. ఈ సందర్భంగా ఎపి మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘం సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వన్నూరప్ప, నరసింహమూర్తి మాట్లాడుతూ తాడిపత్రి మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య కార్మికులు దుమ్ము,ధూళిలో పనిచేస్తూ అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. ఈనేపథ్యంలో ఇఎస్‌ఐ కార్డుల కోసం పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా అధికారుల్లో చలనం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికుల గోడు పురపాలక సంఘం ప్రజలందరికీ తెలియాలని పరకాల పంపిణీ కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు వివరించారు. కార్మికులు అనారోగ్య పాలైతే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున వెంటనే ఉన్నతాధికారులు స్పందించి కార్మికులకు ఇఎస్‌ఐ హెల్త్ కార్డులను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, ఉమాగౌడ్, మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు సాయి, కృష్ణ, శంకర్, నారాయణ, కార్మికులు పాల్గొన్నారు.

రెండు రోజుల్లో హెల్త్‌కార్డులు అందజేస్తాం..

ఈ విషయమై శానిటరీ ఇన్స్‌పెక్టర్ వేణుగోపాల్‌ను వివరణ కోరగా రెండు రోజుల్లో మున్సిపల్ కార్మికులను హెల్త్ కార్డులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో కార్మికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే కార్డులు పంపిణీ చేయాల్సి ఉన్నా అనివార్య కారణాల వల్ల కొంతకాలం ఆలస్యమైందన్నారు. రెండు రోజుల్లోకార్మికులకు సంబంధించిన హెల్త్ కార్డులు పంపిణీ చేస్తామని వివరించారు.

మహాత్ముడి బాటలో నడవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

జాతిపిత మహాత్మా గాంధీ బాటలో మనమందరం నడవాలని కలెక్టర్ ఎం.గౌతమి పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోమవారం అనంతపురం నగరంలోని పాతవూరు గాంధీ సర్కిల్‌లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మనం అనుభవిస్తున్న స్వాతంత్య్రం, స్వేచ్ఛ, గాలి ఎంతో మంది మహనీయులు పెట్టిన భిక్ష అన్నారు. ఎంతోమంది మహనీయులు కుటుంబాలు, ప్రాణాలను సైతం లెక్కపెట్టకుండా త్యాగం చేసిన ప్రతిఫలం మనమందరం అనుభవిస్తున్నామన్నారు. దాన్ని మర్చిపోకుండా గుర్తు పెట్టుకుని ప్రతి ఒక్క పౌరుడూ వారి బాధ్యతను విస్మరించరాదన్నారు. గాంధీ నేర్పించిన సిద్ధాంతాలు, స్వాతంత్య్రం కోసం పోరాడడం, వ్యక్తిగతంగా ఉన్నతమైన ఆలోచనలు, విలువలను భావితరాలకు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఆర్టీసీ రీజినల్ డైరెక్టర్ మంజుల, అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ భాగ్యలక్ష్మి, ఎడిసిసి బ్యాంకు మాజీ ఛైర్‌పర్సన్ పామిడి వీరాంజనేయులు, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ చొరవతో విద్యుత్ సమస్య పరిష్కారం

ప్రజాశక్తి-ఉరవకొండ

జిబిసి, హెచ్చెల్సీ కెనాల్‌లోని నీటిని తాగునీరు అవసరాల నిమిత్తం ఉరవకొండ నియోజకవర్గంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులకు నింపాలని ఎమ్మెల్యే శివరామిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. అయితే విడపనకల్ మండలం తిమ్మాపురం వద్ద ఉన్న జిబిసి కెనాల్ నుంచి గడేకల్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు నీరు నింపడానికి విద్యుత్ సరఫరా పరిపోవడం లేదని అధికారులు తెలిపారు. ప్రస్తుతం కేవలం 9 గంటల కరెంటు మాత్రమే సరఫరా అవుతుండటంతో నీరు నింపే ప్రక్రియ అలస్యం అవుతోందని వివరించారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్సీ వెంటనే విద్యుత్ ఎస్ఇతో మాట్లాడి నీరు పంపింగ్ జరిగే ప్రాంతాల్లో 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని కోరడంతో అంగీకరించారు. ప్రస్తుతం విద్యత్ సమస్య లేకపోవడంతో నిరంతరాయంగా నీరు పంపింగ్ జరుగుతోంది. దీంతో ప్రజలు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా తీర్పుకు సిద్ధం : ఎమ్మెల్యే 'అనంత'


ప్రజాశక్తి-అనంతపురం



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు అందించిన సంక్షేమాన్ని వివరించి ప్రజల తీర్పు కోరేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ ఐదారు నెలల్లో ఎన్నికలు ఉన్నాయన్నారు. ఈ సమయంలో చంద్రబాబు అవినీతి వ్యవహారాలను ప్రజలకు తెలియజేస్తామన్నారు. చంద్రబాబు అధికారంలో ఉండగా అక్రమాలకు పాల్పడిన వాళ్లు, సహకారం అందించిన వాళ్లు విదేశాలకు పారిపోయారని ఆరోపించారు. వాళ్లను రప్పించడం కోసం టీడీపీ నేతలు మోత మోగించి ఉంటే బాగుండేదని హితవు పలికారు. ఇన్నాళ్లూ వ్యవస్థలను అడ్డుపెట్టుకుని చంద్రబాబు తప్పించుకోగలిగారని తెలిపారు. అనేక కేసుల్లో ఏళ్ల తరబడి స్టే లు తెచ్చుకున్న ఘనత చంద్రబాబుదన్నారు. ఇక లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సందర్భంగా కార్యకర్తలను రెచ్చగొట్టడానికి ఎన్ని ఎక్కువ కేసులు ఉంటే అంత పెద్ద పదవి ఇస్తానని చెప్పడం విడ్డూరమన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ మాత్రమే కాకుండా ఇన్నర్ రింగ్ రోడ్డు, రాజధాని పేరుతో అవినీతి జరిగిందని ఆరోపించారు. వీటితోపాటు ఏలూరు స్కాం నుంచి ఓటుకు నోటు, ఇన్నర్ రింగ్ రోడ్డు.. ఇలా అనేక కేసుల్లో ఉన్న చంద్రబాబును అరెస్టు చేస్తే వయసుతో ముడిపెట్టడం సరికాదన్నారు. చట్టప్రకారం చంద్రబాబుపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

'ఉపాధి' పనుల గుర్తింపు



కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

బుక్కరాయసముద్రం : ఉపాధి పనుల గుర్తింపు-ప్రణాళిక ప్రక్రియ'పై సర్పంచి పార్వతి అధ్యక్షతన పంచాయతీ సెక్రటరీ సాదిక్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు గుర్తించేందుకు ఇప్పటికే ఆయా పంచాయతీల్లో గ్రామసభలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా సభల్లో ఏం పనులు చేయాలో గుర్తించినట్లు వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కనీసం వందరోజుల పని, గ్రామ పంచాయతీకి అవసరమైన మౌలిక వసతుల కల్పన నిమిత్తం పనులు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసరి సునీత, ఎంపిటిసిలు కాలవ వెంకటలక్ష్మి, నామాల శ్రీజ, వైస్ సర్పంచి వరలక్ష్మి, తహశీల్దార్ రమాదేవి, ఇఒఆర్‌డి దామోదరమ్మ, ఎపిఒ పోలేరయ్య, జెఇ ఓంప్రసాద్, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఉపాధి వేతనదారులు, రైతులు, వాలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

సిఎం గారూ.. హామీ నిలబెట్టుకోండి : సిఐటియు

ప్రజాశక్తి-గుంతకల్లు



కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

'ముఖ్యమంత్రి జగన్ గారూ.. మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట నిలుపుకోండి' అంటూ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కార్యదర్శి కె.నరసయ్య, సిఐటియు పట్టణ కమిటీ అధ్యక్షుడు కసాపురం రమేష్ డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కమిటీ పిలుపుమేరకు సోమవారం స్థానిక పొట్టి శ్రీరాములు కూడలిలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎల్.జగదీష్ అధ్యక్షతన పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులు మానవహారం ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిఎం జగన్ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. ముఖ్యంగా సిపిఎస్‌ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం కొనసాగించాలని, అలాగే కాంటాక్ట్, అవుట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు ఎన్.రంగనాయకులు, ఎం.ప్రేమ్ కుమార్, విశాలాక్షి, కృష్ణ, యేసు, దాసు, లింగమూర్తి, ఇంజనీర్ యూనియన్ నాయకులు సూరి, మల్లేష్, శివానంద, రాము, తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

ఎమ్మెల్యే 'అనంత'ను నిలదీసిన కార్మికులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్



ఎమ్మెల్యే అనంతను నిలదీస్తున్న కార్మికులు

ఇంజినీరింగ్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డిని ఇంజినీరింగ్ కార్మికులు నిలదీశారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గాంధీ జయంతికి హాజరైన ఎమ్మెల్యే అనంతను కార్మికులు అడ్డుకుని సమస్యలపై ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జున, సంజీవరాయుడు, మురళీ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు హెల్త్ అలవెన్స్ ఇచ్చినట్లే ఇంజినీరింగ్ కార్మికులకు కూడా రిస్క్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. ప్రతి సమావేశంలో పారిశుధ్య కార్మికుల సంక్షేమం ప్రధానంగా ప్రస్తావిస్తూ ఇంజినీరింగ్ కార్మికులను నిర్లక్ష్యం చేయటం తగదన్నారు. ఇప్పటికే ఇంజినీరింగ్ కార్మికులు 12 మంది మృతిచెందగా వారికి రావాల్సిన ఎక్స్ గ్రేషియా, ఇతర నగదు కారుణ్య నియామకాలు జరపలేదని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పథకాలను పారిశుధ్య కార్మికులకు వర్తింపజేస్తూ ఇటీవల ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. వారితోపాటు ఇంజినీరింగ్ కార్మికులకు కూడా సంక్షేమ పథకాల అమలు చేయాలన్నారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ తమ చేతుల్లో ఏమీ లేదని, ఇంజినీరింగ్ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం కృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. అలాగే కారుణ్య నియామకాలు జారీ అయిన ఎక్స్‌గ్రేషియాకు సంబంధించి నిధులు మంజూరైన వెంటనే అందేలా చూస్తామన్నారు. అలాగే రిస్క్ అలవెన్స్ ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

వైసిపికి ప్రజాగ్రహం తప్పదు



రాయదుర్గం దీక్షలో పాల్గొన్న మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు, నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రజల అగ్రహ జ్వాలలకు బలికాక తప్పదని, అధికారం శాశ్వతం కాదని జగన్‌రెడ్డి గుర్తుంచుకోవాలని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి హెచ్చరించారు. అరెస్టును నిరసిస్తూ చంద్రబాబు రాజమండ్రి జైలులో చేస్తున్న సత్యమేవ జయతే దీక్షకు మద్దతుగా నగరంలోని రామ్‌నగర్ పెట్రోల్ బంకు పక్కన ప్రభాకర్‌చౌదరి సత్యాగ్రహ దీక్ష చేశారు. దీక్షకు జనసేన నాయకులు మద్దతు తెలిపారు. ప్రొఫెసర్లు, డాక్టర్లు, లాయర్లు, గహిణులు, కుల సంఘాల నాయకులు, వేలాదిగా ప్రజలు తరలివచ్చి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా చౌదరి మాట్లాడుతూ అక్రమంగా కేసు నమోదు చేసి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఇప్పటికే 20 రోజులు పాటు జైలులో ఉంచారని, ప్రజల అగ్రహజ్వాలు కట్టలు తెంచుకోక మునుపే భేషరతుగా విడుదల చేయాలన్నారు. నువ్వు 16 మాసాలు జైలులో ఉండి అందరి మీద ఆ బురద అంటించాలని చూస్తున్నావని, అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ ద్వారా లక్షలాది మందికి శిక్షణ ఇచ్చారని, వేలాదిమంది ఉద్యోగాలు చేస్తున్నారని, అఖిలపక్షం ద్వారా వాటిని పరిశీలించి నిజానిజాలు తెలుసుకోవాలన్నారు. ప్రతిపక్షాలను అణచడానికి, పోలీసులను ఉపయోగిస్తూ రాక్షసానందం పొందుతున్నావని, అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని, వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయ దుందుభి మోగిస్తుందన్నారు. నీవు చేసిన అక్రమాలపై, విచారణ జరుపుతామన్నారు. పోలీసులు అధికారులు, ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకోవాలన్నారు. దీక్షలో జనసేన నాయకురాలు పెండ్యాల శ్రీలత, పద్మావతి, కుల్లాయమ్మ జయలక్ష్మి,డిష్ నాగరాజు, దాసరి శ్రీధర్, డాక్టర్ మైనుద్దీన్, వన్నూరు, డాక్టర్ లక్ష్మీప్రసాద్, రంగాచారి, మనోహర్, నెట్కాన్ చంద్ర, శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, సురేంద్ర, జిలాసాబ్,తెలుగు మహిళలు స్వప్న, శివ బాల, సంఘ తేజస్విని,కష్ణవేణి, దలవాయి రమాదేవి, దేవి, మహేశ్వరి, శ్రీవాణి, సరోజమ్మ,జానకి, రాధాదేవి,వసుందర, కవిత, మణెమ్మ, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, అంజలి, రామలక్ష్మి శరీనా, రాములమ్మ, పాల్గొన్నారు

పలువురి సంఘీభావం

బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటానికి మేము సైతం అని పలువురు పలువురు టిడిపి శ్రేణులు సంఘీభావం ప్రకటించారు. జనసేన



అనంతపురంలో దీక్షలు చేస్తున్న అర్బన్ బ్యాంకు ఛైర్మన్ జెఎల్.మురళి

దీక్షల్లో టిడిపి నాయకులు

నాయకులు భవాని రవికుమార్,. టీడీపీ సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, సరిపూటి సూర్యనారాయణ, బాంబే డయింగ్ నాగన్న, తలారి ఆదినారాయణ, సాకే గంపన్న, దేవల్ల మురళి, మారుతి కుమార్ గౌడ్, గాజుల ఆదెన్న, గౌస్ ,సరిపూటి రమణ,నారాయణస్వామి యాదవ్, జేఎం బాషా,రాజారావు, సుధాకర్ యాదవ్, గోపాల్ గౌడ్, మార్కెట్ మహేష్, పావురాల శేఖర్, బొమ్మినేని శివ, గొల్ల సుధాకర్ నాయుడు, పరందామ, అజీజ్, ,ట్రైలర్ శ్రీనా, లింగారెడ్డి, కడియాల కొండన్న,మారుతి నాయుడు, డైమండ్ రఫీ, చిరోళ్ళ రామాంజనేయులు, సరిపూటి శ్రీకాంత్, కుల్లాయప్ప,ఆటో శంకర్, ఉప్పర శ్రీన, రఫిక్‌అహమ్మద్, షామీర్, గంగవరం అంజి, చెరుకూరి సుధాకర్,సాకే వెంకటేష్, పరశురాం, గురు ప్రసాద్, విజయ్ కుమార్, తిరుపతి నాయుడు, దాసరి శ్రీధర్, బుడాన్, నరసింహులు, లేపాక్షి నాయుడు, వెంకటేష్, నాగన్న, రామ గోపాల్, తదితరులు సంఘీభావం తెలిపిన వారిలో ఉన్నారు.

అనంతపురం : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆయన సతీమణి నారా బువనేశ్వరి, యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన దీక్షకు మద్దతుగా సోమవారం అర్బన్ బ్యాంకు ఛైర్మన్ జెఎల్ మురళి తన క్యాంపు కార్యాలయంలో నోటికి నల్ల బ్యాడ్జి ధరించి నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ, అవినీతి, రౌడీపాలకులపై న్యాయం కోసం జైలు నుంచే ధర్మ పోరాటాన్ని చేస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సైకో జగన్ ఫ్యాక్షన్ పాలనలో ప్రజాస్వామ్యానికి పాతరేశారన్నారు. రాజ్యాంగాన్ని కాలరాసి సత్యాన్ని వధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు డైరెక్టర్ మణి సుబ్రమణ్యం, ఎన్‌బికె ఫ్యాన్స్ అధ్యక్షుడు శ్రీధర్‌రాయల్, సీనియర్ నాయకులు సద్దల చెన్నప్ప, లోకనాథ్, సైఫుద్దీన్, వెంకటాద్రి, బెస్త పవన్, అనిల్ నాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

రాయదుర్గం : రాష్ట్రంలో మహాత్ముడు తెచ్చిన స్వాతంత్ర్య ఫలాలు అందడం లేదని, సిఎం జగన్ అన్యాయం రాజ్యమేలుతోందని మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు విమర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద సత్యమేవ జయతే దీక్ష చేపట్టారు. ముందుగా పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం దీక్ష శిబిరం వద్దకు చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో కాలవ మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో రాష్ట్రంలోని వ్యవస్థలు సర్వనాశనమవ్వడంతోపాటు ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా తయారైందన్నారు. వేలకోట్ల ప్రజాధనాన్ని దోచేసి, పదేళ్లుగా కోర్టులను మభ్యపెడుతూ తప్పించుకు తిరుగుతున్న ఆర్థిక నేరస్థుడు జగన్‌రెడ్డి అని దుయ్యబట్టారు. 45 ఏళ్ల తన జీవితాన్ని తెలుగువారి అభ్యున్నతికి, ఆంధ్రప్రదేశ్ ప్రగతికి ధారపోసిన మచ్చలేని నాయకుడు చంద్రబాబును జైలు పాలు చేయడం బాధాకరమన్నారు. ప్రజాస్వామిక వాదులు, మేధావులు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవవడంతోపాటు మళ్లీ అభివద్ధి మార్గాన్ని నిర్మించుకోవడానికి చంద్రబాబు పాలన అత్యవసరమని భావించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగరాజు, మండల కన్వీనర్లు హనుమంతు, హనుమంతురెడ్డి, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి సంపత్‌కుమారి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణమూర్తి, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ముదిగల్లు జ్యోతి, కౌన్సిలర్ ప్రశాంతి, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ వెంకటేశులు, మహబూబ్‌బాషా, జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ కాకతీయ కమ్మవారి సేవాసంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉరవకొండలో భారీ నిరసన ప్రదర్శన చేపట్టారు. స్థానిక జైనబ్బీ దర్గా నుంచి రిలే నిరాహార దీక్ష శిబిరం వరకూ నల్లజెండాలతో ప్రదర్శన చేస్తూ రిలే నిరాహార దీక్ష చేస్తున్న వారి వద్దకు చేరుకుని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్మవారి సేవాసంఘం నాయకులు జనార్ధనపల్లి సర్పంచి జనార్ధన్‌నాయుడు, దగ్గుపాటి శ్రీరాములు, శ్రావణ్, పోతుల మల్లికార్జున, నూతనపాటి రామకృష్ణ, అశోక్, ఆర్.నాగభూషణం, శ్రీనాథ్, కమ్మవారి సేవాసంఘం నాయకులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : మండల కేంద్రంలోని వాల్మీకి దేవాలయం వద్ద టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలో సోమవారం సత్యమేవ జయతే దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేయడం బాధాకరమన్నారు. వెంటనే చంద్రబాబును విడుదల చేయాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పసుపుల హనుమంతురెడ్డి, పొడరాళ్ల రవీంద్ర, చిదానందనాయుడు, దండువారిపల్లి ఆదినారాయణ, ఓబుళపతి, మాజీ జడ్పిటిసి శాలిని, శింగనమల మండల మాజీ కన్వీనర్ చితంబరిదొర, వామపక్షాలు నాయకులు దండువారిపల్లి నారాయణస్వామి, జనసేన నాయకులు చంద్ర, మహిళలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా సోమవారం శింగనమల నియోజకవర్గం కేంద్రంలో చేపట్టిన సత్యమేవ జయతే దీక్షకు గార్లదిన్నె మండలం నుంచి తెలుగు తమ్ముళ్లు తరలివెళ్లారు. దీక్షకు వెళ్లిన వారిలో మాజీ జడ్పిటిసి విశాలాక్షి, గుర్రం ఆదినారాయణ, ముంటిమడుగు కేశవరెడ్డి, ఇల్లూరు సుంక, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ నాయుడు, బాలకృష్ణ, బాబయ్య, జగదీష్, వడ్ల రాము, తదితరులు ఉన్నారు.

బెలుగుప్ప : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున ఆధ్వర్యంలో సోమవారం నల్లబాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు త్రివేదినాయుడు, ఆవులన్న సర్పంచు రామ్మోహన్, ఎర్రిస్వామి, తిప్పేస్వామి, బైనే నారాయణస్వామి, అంగడి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పట్టాల సమస్యను పరిష్కరించాలి

వార్డు సభ్యులు పాటిల్ నిరంజన్‌గౌడ్

ప్రజాశక్తి-ఉరవకొండ



మాట్లాడుతున్న వార్డు సభ్యులు పాటిల్ నిరంజన్‌గౌడ్

కోర్టులో ఉన్న దాదాపు 580 మంది లబ్ధిదారుల ఇంటి పట్టాల పంపిణీ సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని వార్డు సభ్యులు పాటిల్ నిరంజన్‌గౌడ్ కోరారు. సోమవారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గతంలో అర్హత కలిగిన వారికి ఇంటి స్థలాలు మంజూరు చేశారన్నారు. అయితే సమస్య కోర్టులో ఉండటంతో జాప్యం జరుగుతోందన్నారు. కావున వారికి ప్రత్యామ్నాయంగా భూసేకరణ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పట్టణ ప్రధాన రహదారులైన టవర్‌క్లాక్ ఏరియా, కవిత హోటల్ సర్కిల్, చర్చి ఏరియా, గుంతకల్లు రోడ్డు తదితర ప్రదేశాల్లో ఆవులు గుంపులు, గుంపులుగా ఉంటూ ట్రాఫిక్‌కు, చిరు వ్యాపారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. వెంటనే ఆయా సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. ఇందుకు పంచాయతీ కార్యదర్శి గౌస్ స్పందిస్తూ ఆయా సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

నేడు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి రాక

పుట్లూరు : ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మంగళవారం మండలంలో పర్యటించనున్నట్లు ఎంపిడిఒ యోగానందరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని చెర్లోపల్లి గ్రామ సచివాలయం పరిధిలో ఉన్న రామలింగయపల్లి, దోసలేడు గ్రామ పంచాయతీలోని ఓబుళాపురం గ్రామంలో నిర్వహించనున్న గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. కావున మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొనాలని కోరారు.

మహాత్మా.. ఉద్యోగులకు పెన్షన్ ఇప్పించరూ..

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

మహాత్మా నీవైనా నాయకులకు మంచి ప్రసాధించి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేలా చేయాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీఎస్ఈఏ) రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయభాస్కర్ సోమవారం గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. గాంధీ జయంతి పురస్కరించుకుని ముందుగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ చూపించిన అహింసా మార్గంలో పాత పెన్షన్ కోసం పోరాటం చేస్తుంటే ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంభిస్తోందని విమర్శించారు. సీపీఎస్ వద్దు ఓపీఎస్ ఇవ్వమని పోరాటం చేస్తుంటే ప్రభుత్వం గ్యారంటీడ్ పెన్షన్ స్కీమ్‌కి సిద్ధం కావడం మోసపూరిత చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వారంలోపు సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలకే గ్యారెంటీ లేనప్పుడు 'హామీ పెన్షన్'కు ఏం గ్యారెంటీ ఉంటుందని నిలదీశారు. ఒకవైపు ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెబుతూజజ మరోవైపు ఉద్యోగులకు నష్టపూరితమైన జీపీఎస్‌ను బలవంతంగా అమలు చేయడం రెండు నాలుకల ధోరణికి నిదర్శనమన్నారు. ఎన్ని పోరాటాలు చేస్తున్నా ఉద్యోగుల సమస్యలపై స్పందన లేకపోవడంతో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగులందరికీ పాత పెన్షన్ అమలుకు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఎపిఎస్ఇఎ ఆధ్వర్యంలో విగ్రహానికి వినతి



గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న ఎపిఎస్ఇఎ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయభాస్కర్

కంటి ఆపరేషన్‌కు 150 మంది ఎంపిక

రాయదుర్గం : పట్టణంలోని బళ్లారి రోడ్డు బస్టాండ్ ఎదుట ఉన్న మహమ్మదీయ అరబిక్ కళాశాలలో జమీయత్ ఏ ఆహలే హదీస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరంలో ఆపరేషన్లకు 150 మందిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అమీన్ మాట్లాడుతూ బళ్లారికి చెందిన ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది 550 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 150ని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అమీన్ మదని, కోశాధికారి నజీరుల్‌హక్, మసూద్, మత గురువులు అతార్ రెహమాన్, అష్రఫ్ ఫైజి, అజీమ్ మౌలీసాబ్, మత పెద్దలు అమీర్ హంజా, అబ్దుల్ బారి, అబ్దుల్ ఖాలీక్, సనావుల్లా, తదితరులు పాల్గొన్నారు.

గోపుర నిర్మాణానికి విరాళం

రాయదుర్గం రూరల్ : కర్ణాటకలోని దావణగెరె జిల్లా జగలూరు తాలూకాలోని చిక్కబంట హళ్లి గ్రామంలో నిర్మించనున్న ఈశ్వర ఆలయ గోపురం నిర్మాణానికి నియోజకవర్గ వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి క్రిష్టప్ప సోమవారం విరాళం అందజేశారు. ఈమేరకు ఆలయానికి చెందిన రాజశేఖర్‌స్వామికి రూ.6100ను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి సభ్యులు హరీష్ కుమార్, రాజప్ప, రఘు, తదితరులు పాల్గొన్నారు.